## అక్రమ నిర్మాణాలపై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 28, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కీసర మండలంలో పలు అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నట్లు కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కీసర మండలంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై జిల్లా అదనపు కలెక్టర్‌కు పలువురు విచ్చేసి ఫిర్యాదు చేశారు. కీసర మండలంలోని దమ్మాయిగూడ, నాగారం మున్సిపాల్టీలలో అనుమతులు లేకుండానే అక్రమంగా భవన నిర్మాణాలు, కన్వెన్షన్ హాల్స్ నిర్మాణాలు జరుగుతున్నట్లు వారు ఫిర్యాదు చేశారు. కీసర గ్రామంలోని సర్వేనెంబరు 311లో భారీ కన్వెన్షన్ హాల్ నిర్మాణం జరుగుతుండగా, రాంపల్లి గ్రామ సర్వేనెంబర్లు 381నుంచి 385వరకు గల భూములు (లక్ష్మీనగర్ ప్రాంతం) ప్రైవేట్ పాఠశాల భవనం నిర్మాణం కొనసాగుతుందని వారు ఫిర్యాదు చేశారు. సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు,అధికారులకు ఈ విషయంపై పలు సార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోవాలని ఆరోపించారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డికి నివాళి

**మాడ్గుల, జూలై28, ప్రభాతవార్త:** మాజీ కేంద్ర మంత్రి, ఉత్తమపార్లమెంటేరియన్ దివంగత సూదిని జైపాల్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. పీవీఎన్ ఆర్ మార్గ్‌లోని జైపాల్ రెడ్డి స్మారకం స్తూపం స్ఫూర్తి స్థల్ వద్ద సోమవారం మంత్రులు, ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శమని ఈ సందర్భంగా మాడ్గుల మండల అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కొనియాడారు. జైపాల్‌రెడ్డి విద్యార్థి నాయకుడి నుంచి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారన్నారు. ఆయన నిరంతరం డెమోక్రసి గురించి కొట్లాడారని, ప్రజల సమస్యల పై పార్లమెంట్ లో ఆయన పోరాటం చేసిన తీరుగొప్పదన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఆయన తమకు సలహాలు అందించారన్నారు. జైపాల్ రెడ్డి నాయకుడు మాత్రమే కాదు మంచి విమర్శకుడు కూడా అన్నారు. కేంద్ర మంత్రిగా మంచి విలువలతో కూడిన నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. అవినీతిని సహించని వ్యక్తి జైపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సూదిని రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఓంప్రకాశ్‌రెడ్డి, క్రిష్ట తదితరలు పాల్గొన్నారు.

# వర్షం రాకతో పైర్లకు ఊపిరి

**రంగారెడ్డి అర్బన్, జూలై28, ప్రభాతవార్త:** జిల్లాలో రెండు రోజులు క్రితం వరకు కురుస్తున్న వర్షాలు పంటలకు ప్రాణం పోశాయి. గత నెలలో కురిసిన అడపాదడపా వర్షాలకు జిల్లాలో పత్తి, కంది, సోయా ఇతర పంటలు సాగు చేశారు. వరి నాట్లు చాలా మంది రైతులు ఇప్పుడిప్పుడే వేస్తున్నారు. వర్షాలు గత నెలలో చాలా తక్కువ వర్షపాతం నమోదవడం, పంటలకు అనుకూలంగా లేక పోవడంతో రైతులు దిక్కులు చూశారు. కానీ ఈ వర్షంతో రైతులకు ఊరట లభించడంతో వరి నాట్లు వేసుకోవడానికి అనుకూలంగా ఉందని రైతులు సంబరపడుతున్నారు. దీంతో రైతాంగం బిజీ..బిజీగా గడుపనున్నారు. జిల్లాలోని వివిధ మండలలో384020 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. అందులో మెజార్టీ రైతులు పత్తి పంట సాగు చేస్తుండగా 162771 ఎకరాల్లో సాగవుతోంది. వరి 121286 ఎకరాల్లో సాగవుతోంది. కంది 28313 ఎకరాలు, మొక్కజొన్న 56133 ఎకరాల్లో సాగవు తున్నాయి. వర్షాల ఆశించిన స్థాయిలో కురవడంతో పంటలో ఎరువులు వేయడం, మందు లు పిచికారి చేయడం, గడ్డి తొలగించడం వంటి పనులు చేయడానికి పనుల్లో నిమగ్న మయ్యేందుకు రైతులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరి నాట్లు వేసుకోవడానికి సైతం రైతులు నారు మడులు సిద్ధం చేసుకోవడం వంటి పనులు చేపడుతున్నారు. ఈ ఏడాది పంట దిగుబడి కూడా ఆశించిన స్థాయిలో వచ్చే అవకాశం ఉన్నదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కానీ జిల్లాలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతమే నమోదైంది.వానాకాలం సీజన్ ప్రారంభం నుంచి పెద్దగా భారీ వర్షం కురిసిన దఖాలాలు లేవు.

జిల్లాలోని పలు మండలాల్లో వరి నాట్లు మొదలయ్యాయి.

### ముమ్మరంగా సాగుతున్న వ్యవసాయ పనులు



వర్షానికి వేపుగా పెరుగుతున్న పత్తి పంట

మాడ్గుల, ఆమన్‌గల్లు, తలకొండపల్లి, షాద్‌నగర్, యాచారం మండలాల్లో వరి నాట్లు షూరు అయ్యాయి. కొందరు బోర్లతో పాటు వర్షంనీటితో పొలాలు సిద్ధం చేసుకుంటున్నారు. కాగా మెట్ట పంటకు ఈ వర్షంతో అవసరమైన ఎరువులు వేయాలని ఇతర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులు సూచనలు చేస్తున్నారు. ముఖ్యంగా పంటల్లో కలుపు లేకుండా చూడడం, సమయానికి ఎరువులు వేయడం, తెగుళ్ల సోకకుండా తెగుళ్ల నివారణ కోసం మందులు స్రే చేయడం వంటి పనులతో పాటు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపడుతున్నారు.

**వర్షాలు పంటలకు ప్రాణం పోశాయి**

జిల్లాలో నాలుగు రోజులుగా ఆశించిన వర్షాలు కురుశాయని రైతులు హర్షం వ్యక్తంచేస్తన్నారు. మెట్ట పంటల పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం వరినాట్లు వేసేందుకు రైతులు పొలాలు సిద్ధం చేసుకుంటున్నారు. పది రోజుల క్రితం వరకు భారీ వర్షాలు లేక పోవడంతో పొలాలు దున్నడం లాంటి పనులు చేయలేదు. పత్తి పంటలో ఇప్పటికే గడ్డి తొలగించడం, మందులు స్రే చేయడం వంటి పనులు చేపట్టాం. ఇప్పటికైతే అనుకూల వాతావరణం ఉందన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

## ప్రజావాణి ఫిర్యాదులకు పెద్దపీట

### దరఖాస్తులన్నీ ఎప్పటికప్పుడు పరిశీలించండి- అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశం

**రంగారెడ్డి అర్బన్, జూలై 28, ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ- 32, ఇతర శాఖలకు - 44, మొత్తం 76 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తం

### జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్యాదేవరాజన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిది, జూలై 28, ప్రభాతవార్త :** వర్షాకాలంతో ప్రజలకు పిల్లలకు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులను రాష్ట్ర సెర్ఫ్ సిఇఓ,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్పెషల్ ఆఫీసర్ దివ్యాదేవరాజన్ ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లాలోని మల్కాజ్‌గిరి ఏరియా ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెర్ఫ్ సిఇఓ,జిల్లా స్పెషల్ ఆఫీ సర్ దివ్యాదేవరాజన్ మాట్లాడుతూ ఆసు పత్రిలో నార్మల్ డెలివరీస్‌ను ప్రోత్సహిం చాలన్నారు. ఓపి సేవలు పెంచాలని, టిబి ముక్త్ భారత్‌లో భాగంగా స్రీనింగ్, ఎక్స్‌రే సేవలు అందించా లన్నారు. ఇడిడి కేసులను ఫాలోఅప్ చేయాలని, ఫీవర్ క్యాంపులను పెంచాలని, డెంగ్యూ కేసులను నివారించాలని ఆమె మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. చిన్న పిల్లలకు ప్రధానంగా సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ దివ్యాదేవరాజన్



మాలలకు న్యాయం చేయాలంటూ జిల్లా అదనపు కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న మాలమహానాడు నేతలు

### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన

## బాధ్యత మీదే

### ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 28, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించటానికి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి 80 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. జిల్లా లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి జాప్యం లేకుండ ధరఖాస్తులను పరిష్కరించాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయవద్దని వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తిరస్కరించే దరఖాస్తుల విషయాన్ని కూడ తప్పనిసరిగా వారికి తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి ధరఖాస్తులపై తీసుకున్న చర్యలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం**

..జిల్లా మాలమహానాడు అధ్యక్షులు మోహన్‌కృష్ణ ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం స్పందించి ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని మేడ్చల్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు మోహన్‌కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల కేటాయింపుతో మాలలకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం స్పందించి సవరణ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని ఆయనతో పాటు బాల్‌రాం, బాలేశ్, జహంగీర్, శ్యామ్, వెంకటేశ్, గణేశ్, నవీన్, సాయి, హేమంత్ పలువురు నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్స్ వల్ల మాలలకు విద్య, ఉద్యోగాల్లో అన్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం పునపరిశీలించాలని జిల్లా అధ్యక్షులు మోహన్‌కృష్ణ, ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొని కోరారు.

## రోజుకు ఎన్ని పరీక్షలు చేస్తున్నారు?

### యుపిహెచ్‌సి తనిఖీలో సిబ్బందిని ప్రశ్నించిన కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 28, ప్రభాతవార్త :** ప్రజలు స్వచ్ఛతపై దృష్టి సారించాలని, ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్యకేంద్రాలకు వెళ్లి మెరుగైన వైద్య సేవలు పొందాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. సోమవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మూసాపేట్ యుపిహెచ్‌సిని కలెక్టర్ డిఎంఅండ్ హెచ్‌ఓతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడు తూ ప్రజలకు ఆరోగ్య సేవల పట్ల వైద్యులు పూర్తి అవగాహన కల్పించాలని, మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. రోజుకు ఎంత మంది ఓపి పేషంట్స్ వస్తున్నారని, ఏవిధంగా రిజిష్టర్‌లో నమోదు చేస్తున్నారని ఆన్‌లైన్‌లో ఆయన పరిశీలించారు. ఎఎన్‌సి, బిపి, షుగర్ పరీక్షల పేషంట్లు రెగ్యులర్‌గా వస్తున్నారా అని, సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వేలు చేస్తున్నారా అని, డెంగ్యూ కేసులు పరీక్షలు ఏలా చేస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా అని వాటిని పరిశీలించి ఎక్స్‌రే డేట్‌ను పరిశీలించి మందులు ఇవ్వాలని సూచించారు. టిబి పేషంట్స్, ఎన్‌సిడి కేసులు ఉన్నాయా అని, ల్యాబ్‌ను పరిశీలించి రోజుకు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమాగౌరి, మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

## మూడో కన్నుతో నిరంతర నిఘా

### ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఉండాలి

### వ్యాపారులకు ఎస్పీ నారాయాన్‌రెడ్డి సలహా

**మర్పల్లి జూలై 28 ప్రభార్తవార్త:** సైబర్ క్రైమ్‌నేరగాళ్లు రోజురోజుకు పెరిగి పోతున్నారని సైబర్ క్రైమ్‌పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలలని ఏలాంటి సంఘటనలు జరిగిన 1030 ఫోన్ చేసి వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వాలని ఎస్పీ నారాయన్‌రెడ్డి సూచిం చారు. సోయవారం నాడు మర్పల్లి పోలీస్ స్టేషన్ సందర్శించి వ్యాపార వేత్తలతో సమావేశం నిర్వహించారు. గుర్తు తెలియని వారు లింకులు లిఫ్ట్ చేయరాదని, ఒటిపి చెప్పరాదని తెలిపారు. వ్యాపార వేత్తలు తమ దుఖాణాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటుతో దొంగతనాలు తగ్గడమే కాకుండా నెరస్తులను వెంటనేగుర్తించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు మూడవ నేత్రమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిభందనలు పాటించాలని సురక్షితంగా తమ గమ్యాలకు చేరుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పకుండా ఎలిమెంట్ ధరించాలని, మద్యం సెవించి వాహనాలు నడుపరాదని ఆయన కోరారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ వెంకట్, ఎస్ఐ రఉఫ్ వ్యాపార వేత్తలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయన్‌రెడ్డి

## హోటళ్ల తనిఖీ

**ఘట్‌కేసర్, జూలై 28, ప్రభాతవార్త:** హోటళ్లు, బేకరీలలో పరిశుభ్రత, నాణ్యతను పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పలు హోటళ్లు, బేకరీలను ఆయన తనిఖీ చేశారు. పలు దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. న్యూప్రిన్స్ బేకరీలో నిల్వ చేసిన ఆహార పదార్థాలు, కుళ్లిన గుడ్లు, ఫ్రిడ్జ్‌లో పెట్టిన చికెన్‌ను గుర్తించారు.

## క్రమశిక్షణతో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు

**ఘట్‌కేసర్, జూలై 28, ప్రభాతవార్త:** బాలల విద్య, ఆరోగ్య, భద్రత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత వెంకటేశ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆమె సందర్శించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్‌తో కలిసి ఆమె పాఠశాలలో తరగతులనడు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాభోధన జరుగుతున్న తీరును, పాఠశాలలో సమస్యలు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థులకు పరిశుభ్రతపై వివరించి చేతులు కడుక్కోవడం, శుభ్రంగా ఉండటం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులతో సరిత సమావేశమై పాఠశాల భోధన విధానాలు, సదుపాయాలు, పిల్లలకు అందించే రక్షణ చర్యలపై చర్చించారు. ప్రధానోపాధ్యాయులు గాదరి యాదగిరిరావు, బొక్క సంజీవరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

### మంత్రంతో కాసుల వర్షం కురిపిస్తానని

## రూ.21 లక్షలు టోకరా

### నిందితుల అరెస్ట్

### 18 లక్షల నగదు, గ్రాము బంగారం రికవరి

### చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్ వెల్లడి

**చేవెళ్ల, జూలై 28, ప్రభాతవార్త :** మంత్రంతో పైసల వర్షం కురిపిస్తామని టోకరా వెసిన గ్యాంగ్‌ను చాకచక్యంతో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్ కథనం ప్రకారం వివరాలు చూం మంత్రంతో పైసల వర్షం కురిపిస్తామని అమా యకులకు టోకరా వేసిన ముఠాను అరెస్ట్ చేసి సొమవారం రిమాండ్‌కు తరలించామని తెలిపారు. ఈ నెల 25న చేవెళ్ల మండలం ముడిమ్యాల కంచెలో పైసల వర్షం కురిపిస్తామని 21 లక్షల నగదు, ఒక గ్రాము బంగారంతో ఊడాయించారని తెలిపారు.కెసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేసి మహరాష్ట్ర నాందెడ్‌కు చేందిన సిద్దేశ్వర్ దత్తా వంకెడ్ యోగెంద్ర, ప్రకాష్ మరోత్రావ్ మాదవి, అదిలాబాద్‌కు చేందిన సింగారె దామోందర్,పెద్దపల్లికి చేందిన ములుకుంట్ల సంజీవ కుమార్,మంచిర్యాల్‌కు చేందిన కొమండ్ల శ్రీనివాస్, మహరాష్ట్రకు చేందిన దేవ్‌రావ్ షిండే, ప్రశాంత్ పాటిలపై కేసు నమోదు చేశామని తెలిపారు.నిందితులు ఓ గ్యాంగ్‌గా ఏర్పడి అమాయకులైన ప్రజలను మోసం చేయడం పనిగా పెట్టుకుని నగదుతో పరారైతుంటారని తెలిపారు. ఓరిజినల్ నగదు స్దానంలో నకిలి నోట్ల కట్టలను పెట్టి పరారైనారని తెలిపారు. అనుకున్న పథకం ప్రకారం ముందుగా పైసల వర్షం కురిసినట్లు డెమోలో అసలైన నోట్లను పూల మద్యలో పెట్టి పైసల వర్షం కురిపించి నమ్మిస్తారని తెలిపారు. తర్వాత ఫేక్ నోట్ల కట్టలను అక్కడ ఉంచి ఒరిజినల్ నగదుతో పరారి అయ్యారని తెలిపారు. ముందుగా పథకం ప్లాన్ ప్రకారం కారును తెప్పించుకుని పూజ చేస్తామని కుంకుమతో ముగ్గులు వెసి నిమ్మ కాయలు, ఆగరు బత్తిలు పెట్టి, ఫోన్‌లు స్వీచ్ అప్ చేయించి పూజ చేయించారని తెలిపారు. పూజ సమయంలో పెద్ద పెద్ద శబ్దాలు కాంతులు వస్తాయని, తట్టుకోవడం సాద్యం కాదని, నమ్మిం చి పిర్యాదు దారున్ని కారులోనే కూర్చోపెట్టి డబబ్బుతీసుకుని పరారయ్యరని తెలిపారు. ఇలా నగదుతో పరారైన ముఠాను కేవలం ముదు రోజుల్లోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. మంత్రాలతో పైసల వర్షం కురుస్తుందని అమాయక ప్రజలను మోసం చేయడం గ్యాంగ్‌కు వెన్నతో పెట్టిన విద్యనని, ఇలాంటి మాటలు నమ్మి అమాయకులు మోస పోవద్దని తెలిపారు.మహరాష్ట్ర నాందెడ్‌కు చేందిన సిద్దేశ్వర్ దత్తా వంకెడ్ యోగెంద్ర, ప్రకాష్ మరోత్రావ్ మాదవి, అదిలాబాద్‌కు చేందిన సింగారె దామోందర్,పెద్దపల్లికి చేందిన ములుకుంట్ల సంజీవ కుమార్,మంచిర్యాల్‌కు చేందిన కొమండ్ల శ్రీనివాస్‌లను అరెస్ట్ చేసిన రిమాండ్‌కు తరలించామని తెలిపారు. అమాయకులను మోసం చేసిన నగదుతో పారిపోయిన ముఠాను చాకచక్యంతో అరెస్ట్ చేసిన కానిస్టేబుల్ శివ, నాగమల్లేష్, రమేష్‌లను సిఐ శ్రీధర్ భూపాల్ అభినందిచారు.

### అపరిశుభ్రంగా వంట పాత్రలు

## బియ్యంలో పురుగులు

### విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడతారా?

### నవాబుపేట ఆదర్శ పాఠశాల తీరుపై బీజేపీ నేతల ఫిర్యాదు

### తనిఖీ చేసిన అధికార యంత్రాంగం

**నవాబుపేట, జూలై 28, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ అస్థవ్యస్థంగా ఉందని బిజెపి మండల నాయకులు సోమవారం ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపిడివోకు ఫిర్యాదు చేశారు. మధ్యాహ్న భోజనం తయారు చేసే పాత్రలు, మంచినీటి పాత్రలు అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. బియ్యంలో పురుగులు వస్తున్నా బాధ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన జిల్లా విద్యాధికారరి రేణుకదేవి, ఎంపిడివో అనురాధలు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అంధించాలని సిబ్బందికి సూచించారు. భోజనశాల పరిసరాల్లో చెట్లు ఉండటంతో వంట గది కొంత అపరిశుభ్రంగా మారిందని తనిఖీ అధికారులు అభిప్రాయపడ్డారు. పరిసరాలు, వంటచేసే సామాగ్రి శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని సిబ్బందిని హెచ్చరించారు. విధిగా ప్రతివారం ఎంపిడివో పాఠశాలను సందర్శిస్తామని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో బిజెపి జిల్లా కార్యదర్శి సార జగన్, మండల అధ్యక్షుడు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు శ్రీహరిగౌడ్, జైపాల్‌రెడ్డి, రాంరెడ్డి, సంపత్, తదితరులు ఉన్నారు.



పాఠశాలను సందర్శించిన డిఈవో రేణుకదేవి



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు

## పేద కుటుంబాలలో ఆత్మవిశ్వాసం పెంచాం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, జూలై28, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందుతాయని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం పార్టీలకతీతంగా అర్హులకు దక్కుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమనగల్లు మండలానికి మంజూరైన 2038 కొత్త రేషన్‌కార్డులును సోమవారం మార్కెట్ కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మా, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు గూడూరు భాస్కర్‌రెడ్డిలతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఆమనగల్లు పట్టణంలోని రైతువేదిక భవనంలో తహశీల్దార్ సిహెచ్ అనిత అధ్యక్షతన రేషన్‌కార్డుల పంపిణి చేపట్టగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతిహామిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్దితో అమలు చేస్తున్నారని కొనియాడారు. కమిషనర్ శంకర్‌నాయక్, టీపీసీసీ మాజీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మాముదిరాజ్, ఠాకూర్ బాలాజీసింగ్, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, మానయ్య తదితరులు పాల్గొన్నారు.



రేషన్ కార్డులును లబ్ధిదారులను అందజేస్తున్న దృశ్యం

## అత్తాపూర్ డివిజన్ బిజెపి నూతన కమిటీ



**అత్తాపూర్ జూలై28,ప్రభాతవార్త :**
అత్తాపూర్ డివిజన్ బిజెపి నూతన కమిటీని డివిజన్ బిజెపి అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ఉమాబాయి ,అనురాధ బీబీనగర్, శ్రీకాంత్ చారి, ఎస్ నరేష్ ప్రధాన కార్యదర్శిగా రావుల జగన్ పెంజర్ల వెంకట్ రెడ్డి కార్యదర్శులుగా పొట్ట గాయత్రి ఎల్ శివరాజ్ గౌడ్ విజయ స్వామి మేడం రాము కోశాధికారిగా జి లక్ష్మీ కాంత్ రెడ్డి లను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అత్తాపూర్ డివిజన్‌లో మరొకసారి కాషా జండా ఎగిరే వరకు నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడెం సుధాకర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్ జయానంద రెడ్డి, కిరణ్ చారి జి రాజు సరిత బాలకృష్ణ జితేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**అత్తాపూర్ జూలై28,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు అంతా పాఠశాల ప్రాంగణంలో ఒకే చోట కలిసి గతం నాటి స్మృతులను నెమరు వేసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంలా కనిపించింది. అనంతరం విద్యా బుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు నిరంజన్, కృష్ణమూర్తి, ప్రసన్న లక్ష్మి, ఇస్మాయిల్, శైలజ, జంగా చారి, కిషన్, లవలక్ష్మి, జయశ్రీ, గణేష్, చారి, విజయ లక్ష్మీ యాదయ్య, ఆయమ్మలు, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల భద్రత కోసమే సిసి కెమెరాలు

**-మాజీ ఉప సర్పంచ్ తైద పర్వతాలు**



**కేశంపేట జూలై 28 ప్రభాతవార్త**
విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పాటునంది స్తాయని అన్నారు కాకునూర్ గ్రామ తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ తైద పర్వతాలు. సోమవారం కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపని భీమయ్య సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. స్కూల్ విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చి సహకారాన్ని అందించిన భీమయ్యను గ్రామస్తులు పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోదూరు శ్రీశైలం, మాజీ ఉప సర్పంచులు తైద పర్వతాలు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదూరు రాములు, దేశ గౌని రవీందర్ గౌడ్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజా వర్ధన్ రెడ్డి, కానిస్టేబుల్ అశోక్ రెడ్డి, మోటే శ్రీనివాస్, దన్నే శ్రీశైలం, మాల మల్లేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి



**కేశంపేట జూలై 28 ప్రభాతవార్త**
కేంద్ర మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, తన జీవితాంతం ప్రజాసేవకే అంకితమైన నిజాయితీకి మారుపేరు జైపాల్ రెడ్డి అని ఆయన సేవలు మరువలేని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడ వీరేశం, మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. ఉత్తమ పార్లమెంటరీయన్ సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టి దేశ రాజకీయాలలో ఉన్నత విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి జైపాల్ రెడ్డి అని ఇది తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దేశ రాజకీయాలలో ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తిగా నిలిచిన ఘనత ఆయనకే తగ్గుతుందన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఆయన చూపిన సేవలు నేటి నాయకులకు మార్గదర్శమన్నారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన ప్రముఖ పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్రం సాధించడంలో ఆయన పాత్ర కీలకము అని తెలంగాణ ఆవిర్భావంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, బీసా కరుణాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సురేష్ రెడ్డి, అనసూయమ్మ, రాజేందర్ రెడ్డి, నాగేశ్వర్, గ్యార సురేష్, తైద పర్వతాలు, కోదూరు రాములు, రావుల పెంటయ్య ముదిరాజ్, కోదూరు శ్రీశైలం, కోదూరు నరసింహులు, తుమ్మల గోపాల్, ప్రకాష్ గౌడ్, భీమయ్య, హరీష్ రెడ్డి, మహేష్ గౌడ్, నర్సింలు, మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పరిగి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర

**పరిగి జూలై 28 ప్రభాతవార్త :** ఈ నెల 31 వ తేది నుండి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర పరిగి నియోజకవర్గం , రంగాపూర్ నుండి సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమై పరిగి పట్టణం వరకు పాదయాత్ర ఉంటుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ ,జిల్లాకు చెందిన ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్రస్థాయి ముఖ్య నేతలు, సీనియర్ నాయకులు పాల్గొంటారన్నారు. పరిగి నియోజకవర్గ అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలు పాల్గొని, విజయవంతం చేయవలసిందిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రశాంతంగా జరిగిన అడ్వకేట్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికలు

**- డైరెక్టర్లుగా అప్పారావు, మల్లేష్, చెన్నారెడ్డి, ఇంద్రవర్ధనగౌడ్‌లు**



**హైదరాబాద్, జూలై 28 ప్రభాతవార్త:**
అడ్వకేట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో డైరెక్టర్లుగా సిటీ సివిల్ కోర్టు బ్రాంచ్ నుండి అప్పారావు మక్కెన, నాంపల్లి క్రిమినల్ కోర్టు బ్రాంచ్ నుండి మల్లేష్ కర్కే, సికింద్రాబాద్ కోర్టు బ్రాంచ్ నుండి చెన్నారెడ్డి రావుల, రంగారెడ్డి జిల్లా కోర్టు బ్రాంచ్ నుండి జె.ఇంద్రవర్ధన గౌడ్‌లు ఎన్నికయ్యారు. ఎల్బీనగర్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో ఆదివారం అడ్వకేట్ సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు నుండి బ్రాంచ్ నుండి అప్పారావు మక్కెన, పి.రాంబాబు, టి.ఎస్.కె. త్రిలోక్‌రాజ్ పోటీ చేయగా తన సమీప ప్రత్యర్థి రాంబాబుపై అప్పారావు మక్కేనా విజయం సాధించారు. నాంపల్లి క్రిమినల్ కోర్టు బ్రాంచ్ నుండి బాలరాజ్.వి, బాల్‌రెడ్డి జిల్లెల్ల, మల్లేశ్ కరికే, ఎ.వెంకటరమణరెడ్డి, పోటీ చేయగా తన సమీప ప్రత్యర్థి బాల్‌రాజ్‌పై మల్లేశ్ కరికే విజయం పొందారు. సికింద్రాబాద్ కోర్టు బ్రాంచ్ నుండి చంద్రశేఖర్ తూము, చెన్నారెడ్డి రావుల, రమేష్ యారా, శ్రీనివాస్ చామల పోటీ చేయగా తన సమీప ప్రత్యర్థి రమేష్ యారా పై చెన్నారెడ్డి రావుల గెలుపొందారు. రంగారెడ్డి జిల్లా కోర్టు బ్రాంచ్ నుండి జె ఇంద్రవర్ధన్ గౌడ్, జగన్‌రెడ్డి నోముల, రవీందర్‌రావు మంత్రి పోటీలో ఉండగా రవీందర్ రావుపై జె.ఇంద్రవర్ధన్ గౌడ్ విజయం సాధించారు.

## ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నా : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**-అత్తాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**అత్తాపూర్ జూలై28,ప్రభాతవార్త :**
రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా రాజేంద్రనగర్‌ను తీర్చిదిద్దుతున్నానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం అత్తాపూర్ డివిజన్‌లో రూ. 1.40 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. తేజస్వినగర్, లక్ష్మీ నగర్, రెడ్డి బస్తీ మరియు సిక్ చావని ప్రాంతాలలో రూ. 91 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ మరి యు ప్యాచ్ వర్క్‌లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, అత్తాపూర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో రూ. 49 లక్షల వ్యయంతో యూజీడీ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజల దీర్ఘకాల డిమాండ్లను నెరవేరుస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులన్నీ పూర్తయితే స్థానికులకు మెరుగైన



మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా యూజీడీ పనులు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, బిజెపి నేతలు మల్లారెడ్డి, కొమురయ్య , జీహెచ్ఎంసీ అధికారులు, నాయకులు ఆయా కాలనీల వాసులు, పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి ఇక వీడ్కోలు : యన్నం శ్రీధర్ రెడ్డి

**కేశంపేట జూలై 28 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలో అను నిత్యం విద్యుత్ సమస్యతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, గత 50 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ లైన్లతో గ్రామంలో తరచు విద్యుత్ లో అంతరాయం ఏర్పడుతుందని దీనివల్ల ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని కేశం పేట మాజీ సర్పంచ్ యన్నం శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ విషయమై గ్రామస్తులతో కలిసి శ్రీధర్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన గ్రామంలో నిరంతరాయం జరుగుతున్న విద్యుత్ సమస్యలను తీర్చేందుకు 25 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం కేశంపేట మండల కేంద్రంలో రూ.25లక్షల వ్యయంతో కేశంపేటలోని విద్యుత్ సంబంధించిన మరమ్మతులు, పాత స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలను అమర్చి, పాత వైర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త వైర్లను ఏర్పాటు చేసి గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని మరమ్మత్తులను చేపట్టేందుకు శ్రీకారం చుట్టామని ఆయన అన్నారు. గత 50 సంవత్సరాల నుండి ఉన్న విద్యుత్ సమస్యను తీర్చేందుకు కృషి చేసిన యన్నం శ్రీధర్ రెడ్డిని, అడిగిన వెంటనే నిధులను మంజూరు చేసి ఏళ్ల



తరబడి ఉన్న విద్యుత్ సమస్యను తీర్చినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ వీరేశం, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, తహసిల్దార్ ఆజం అలీ , మాజీ ఎంపిటిసి సురేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిసా కరుణాకర్ రెడ్డి, జూలపల్లి అనసూయ, సురేష్ రెడ్డి, రావుల పెంటయ్య ముదిరాజ్, రాజేందర్ రెడ్డి, తైదా పర్వతాలు, నాగేశ్వర్, గ్యార సురేష్, ప్రకాష్ గౌడ్, భీమయ్య, మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ కవిత వాసుపల్లికి సత్కారం



భారత సైన్యంలో వైద్య అధికారిగా సేవలందిస్తున్నకవితా వసుపల్లిని సత్కరిస్తున్న హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**చిక్కడపల్లి, జూలై 28 ప్రభాతవార్త:**
బ్రహ్మపుత్ర నదిపై 1,040 కి.మీ రాఫ్టింగ్ యాత్రను పూర్తి చేసిన ఏకైక మహిళగా అసాధారణ విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించిన భారత సైన్యంలో వైద్య అధికారిగా సేవలందిస్తున్న మేజర్ కవిత వాసుపల్లిని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం రామ్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు. శ్రీకాకుళం గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆమె ఇప్పుడు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) ఎంట్రీని కలిగి ఉంది. ఆ బృందం కేవలం 28 రోజుల్లోనే 1,040 కి.మీ.ల దూరం ప్రయాణించి, ఇండో-టిబెటన్ సరిహద్దుకు సమీపంలోని గెల్లింగ్ గ్రామం నుండి భారత్‌బంగ్లాదేశ్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న హాట్సింగిమారి వరకు ప్రయాణించింది. సాహస క్రీడలు సేవా రంగంలో అసాధారణ ఘనత సాధించిన తర్వాత ఆమె బండారు దత్తాత్రేయను కలిశారు.

**వినియోగదారుల ఫిర్యాదులు సత్వరమే పరిష్కారం : ఎస్ఈ**



నవాబ్ సాహెబ్‌కుంటలో విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎస్ఈ శ్రీ రామ్ మోహన్

**మైలార్‌దేవ్‌పల్లి, జూలై 28 ప్రభాతవార్త :** వినియోగదారుల నుంచి వచ్చే విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామని ఎస్ఈ శ్రీ రామ్ మోహన్ అన్నారు. రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి సెక్షన్ ఏఈ శ్రీనివాస్, శాస్త్రిపురం సెక్షన్ ఏఈ సుధాకర్ బాబుతో కలిసి ఆయన ఆషామాబాద్, క్రిస్టల్ టౌన్లలో పర్యటించి ట్విట్టర్లలో వినియోగదారుల నుంచి వచ్చిన విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీ రామన మోహన్ మాట్లాడుతూ వినియోగదారుల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించటానికి విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతయుతంగా పని చేయాలని తెలిపారు. వట్టెపల్లిలో విద్యుత్ వినియోగదారుల నుంచి సమస్యలను డిఈ రత్నాకర్‌రావు అడిగి తెలుసుకునారు. డివిజనల్ ఇంజనీరు రత్నా కర్‌రావు మాట్లాడుతూ టిజిఎస్‌పిటిసిఎల్ సిఎండి ముషా రఫ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కారం కోసం పని చేస్తున్నామని తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించి విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని ఆయన కోరారు.

## వైభవంగా ముగిసిన కావడి యాత్ర



కావడి యాత్రలో పాల్గొన్న కావడి సంఘం ప్రతినిధులు

**చార్మినార్, జూలై 25 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీతో పాటు పలు ప్రాంతాలలో రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా కొనసాగిన భవ్య కావడి యాత్ర సోమవారంతో ముగిసింది. కావడి యాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ కావడి సేవా సంఘం అధ్యక్షులు మాంగేరాం తాయల్, ఘాన్సీ బజార్ డివిజన్ బిజెపి అధ్యక్షులు నితేష్ అగర్వాల్, సంఘం ప్రతినిధులు పంకజ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. కావడి యాత్ర విజయవంతం చేసినందుకు సంఘం అధ్యక్షులు మాంగేరాం తాయల్ ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా : అద్దంకి దయాకర్



ప్రసంగిస్తున్న శాసనమండలి సభ్యుడు అద్దంకి దయాకర్

**చిక్కడపల్లి, జూలై 28 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి త్వరితగతిన ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని శాసనమండలి సభ్యుడు అద్దంకి దయాకర్ హామీ ఇచ్చారు. సోమవారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో నిరుద్యోగ యువతీ యువకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పొట్లూరి పద్మజ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఇప్పటికే పెండింగ్‌లో ఉద్యోగాల భర్తీ అంశాన్ని కూడా త్వరితగతిన పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని, తాను గ్రంథాలయాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్న వ్యక్తినని, విద్యార్థినీ విద్యార్థులు ప్రస్తావించే అంశాలు తనకూ తెలుసునని అన్నారు. గతంలో గ్రంథాలయానికి వచ్చిన సందర్భంలో విద్యార్థులు కొన్ని అంశాలు లేవనెత్తారని, వాటిని కూలంకశంగా పరిశీలించి ప్రభుత్వం వద్ద ప్రస్తావిస్తానన్నారు. జాబ్‌క్యాలెండర్ ప్రకటించి విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని, రేవంత్‌సర్కార్ నిరుద్యోగులకు ఉండే ప్రభుత్వం అని, గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా నిరుద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు.

## తడి,పాడి చెత్తను వేరుచేసి ఆటోల్లో వేయండి : కమిషనర్ శరత్‌చంద్ర

**నార్సింగి, జూలై 28 ప్రభాతవార్త :** ప్రజలంతా తమ ఇళ్లలోనే తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోలలో వేయాలని బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో మాధవీనగర్ కాలనీలో కమీషనర్ ప్రజలకు తడి,పొడి చెత్త వేరు చేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లు, ఇంటి పరిసరాలలో చెత్త, నీరు నిలువ ఉండకుండా చూడాలని తెలిపారు. చెత్త, నీరు ఉన్నచోటనే వ్యాధి కారకాలైన దోమలు, ఈగలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, బోధకాలు, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం, ఆసనాలు, యోగ, ప్రాణాయామం, ధ్యానం చేస్తూ పరిశుభ్రతను పాటించే వారు 90.శాతం వ్యాధులకు దూరం అవుతారన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రజలంతా పరిశుభ్రతను పాటించాలని కమీష



నర్ శరత్‌చంద్ర సూచించారు. అలాగే నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.ఓ శివ కుమార్, డిఇఇ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, ఎస్ఐజి వెంకట్‌రెడ్డి, టిఎంసి శ్రీలత, వార్డు ఆఫీసర్ అహ్మద్, బిల్ కలెక్టర్లు నరేందర్‌రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

## 17,18 తేదీలలో మైనార్టీలపై దాడులను అరికట్టాలని చలో ఢిల్లీ

**సైఫాబాద్, జూలై 28 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా క్రైస్తవులు, దళితులపైన జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ 'చలో ఢిల్లీ' పేరిట ఆగస్టు 17, 18 తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని భారతీయ దళిత మైనార్టి విమోచన సమితి ప్రకటించింది. ముఖ్యంగా ఛత్తీస్‌ఘడ్‌లో క్రైస్తవులపైన జరుగుతున్న దాడులన అరికట్టి తగిన రక్షణ కల్పించాలని సమితి ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి జాతీయ అధ్యక్షుడు గొల్లపల్లి దయానందరావు, రాష్ట్ర అధ్యక్షుడు అశ్వీరాదం, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ నాథన్, వివిధ పార్టీల నేతలు విజిఆర్ నారగోని, శ్రీనివాస్‌యాదవ్, మల్లంపాటి రమేష్ తదితరులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ళలో మైనార్టిలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని, రక్షణ లేకుండా




సమావేశంలో మాట్లాడుతున్న నాథన్

పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్‌ల విషయంలో మైనార్టిలకు అన్యాయం జరుగుతున్నదని, అందువల్ల రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచి అధునిక పద్దతుల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో మైనార్టిల సమస్యలపై ప్రధానిని కలిసి వినతి పత్రాన్ని సమర్పిస్తామన్నారు.

## హెపటైటిస్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

**ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి**

**ముషీరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** హెపటైటిస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం ప్రపంచ హెపటైటిస్ డే సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ హెపటైటిస్ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే అంటువ్యాధుల సమూహమని, దీని బారిన పడిన వారు చికిత్స చేయించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలిక కాలేయ వ్యాధి, సిర్రోసిస్ మరియు కాలేయ క్యాన్సర్‌కు కూడా దారితీసే ప్రమాదం ఉందని అన్నారు. హెపటైటిస్‌లో హెపటైటిస్ ఏ, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, హెపటైటిస్ డి, హెపటైటిస్ ఈ అనే రకాలు ఉంటాయని, ఇవి ఒక ప్రత్యేకమైన వైరస్ వల్ల వస్తుందని తెలిపారు. హెపటైటిస్‌ను గుర్తించటానికి రెగ్యులర్ స్క్రీనింగ్ మరియు రక్త పరీక్షల ద్వారా, లివర్ ఫంక్షన్ పరీక్షల ద్వారా నిర్ధారణ చేయవచ్చునని అన్నారు. కలుషిత ఆహారం, కలుషిత నీరు, హెపటైటిస్ సోకిన వ్యక్తితో సన్నిహితంగా ఉండటం, సూదులు ఇతర డ్రగ్ ఇంజెక్షన్ పరికరాల ద్వారా ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని, అదే విధంగా ప్రసవ సమయంలో తల్లి నుండి బిడ్డకు కూడా హెపటైటిస్ సంక్రమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కొన్ని జాగ్రత్తలు పాటించటం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చునని తెలిపారు. సురక్షిత సెక్స్, ఒకరు వాడిన సూదులు, సిరంజిలు మరొకరు వాడకుండా ఉండటం, పారిశుధ్యం తక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లినప్పుడు కలుషిత ఆహారం, కలుషిత నీరు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని, పచ్చి లేదా తక్కువ ఉడికించిన సీఫుడ్ మరియు సెల్ఫిష్‌లను తీసుకోకుండా ఉండాలని సూచించారు. హెపటైటిస్ బారిన పడిన వారు సకాలంలో చికిత్స చేయించుకోవటం ద్వారా వ్యాధి నుండి బయటపడవచ్చునని తెలిపారు.

## అగ్రస్థానంలో మహమ్మద్ రిజ్వాన్

**-యూత్ ఓపెన్ రెగెట్టా టోర్నీ**



టాప్‌లో నిలిచిన మహ్మద్ రిజ్వాన్

**హైదరాబాద్, జూలై 28,ప్రభాతవార్త:**
హుస్సేన్ సాగర్ వేదికగా జరుగుతున్న సికింద్రాబాద్ క్లబ్ యూత్ ఓపెన్ రెగెట్టా చాంపియన్‌షిప్ ఆసక్తికరంగా సాగుతున్నది. పోటీల మూడో రోజు సోమవారం వివిధ విభాగాల్లో సెయిలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఆప్టిమిస్టిక్ మెయిన్ ఫ్లీట్లో ఎన్వోవీఎస్సీకి చెందిన మహమ్మద్ రిజ్వాన్ ఆరు రేసుల్లో 10.0 స్కోరుతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇదే కేటగిరీలో బొంగూరు బన్నీ(టీఎస్సీ), కృష్ణ వెంకటాచలం (ఆర్ఎమ్ఎస్వీ) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. ఉదయం పూట తీవ్రమైన గాలులతో సెయిలర్లు సతమతం కాగా, మధ్యాహ్నం నాటికి కుదురుకోవడంతో సెయిలర్లు తమ రేసింగ్‌కు పదునుపెట్టారు. మిగతా విభాగాలు ఐఎల్సీఏ 4 డివిజన్లో రమాకాంత్ టాప్లో ఉండగా, బాలికల కేటగిరీలో ఆస్తా పాండే, ఆప్టిమిస్టిక్ గ్రీన్ ఫ్లీట్లో యువరాజ్, బాలికల్లో సోనియా అగ్రస్థానంలో దూసుకెళుతున్నారు. బాలికల ఆప్టిమిస్టిక్ విభాగంలో శ్రింగారి రాయ్ (ఎస్ఎస్సీ) ఓవరాల్‌గాతొమ్మిదో స్థానంలో ఉంది.

## పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు దాతలు ముందుకు రావాలి



**నార్సింగి, జూలై 28 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు దాతలు మరింత మంది ముందుకు రావాలని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్.ఎ గ్లోబల్ సంస్థ ఆధ్వర్యంలో హైదర్షాకోట్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్కారు బడుల్లో చదువుతున్న వారంతా నిరుపేదల బిడ్డలేనని తెలిపారు. వీరికి చదువుకోవాలన్న ఆసక్తి, ఆశ ఉన్నా ఆర్థిక ఇబ్బందుల కారణంగా మధ్యలోనే చదువులకు దూరం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి సమాజంలో ఆర్థికంగా స్థిరపడ్డ వారు సహకారం అందించి వీరి జీవితంలో వెలుగులు నింపాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల పట్టిష్టానికి, మెరుగైన విద్యా బోధనకు తీవ్రంగా శ్రమిస్తుందని, ప్రభుత్వకు తోడుగా దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని దులు ప్రభుత్వ బడుల్లోని చిన్నారులకు చేయూతనందిస్తే మెరు గైన ఫలితాలు వస్తాయన్నారు. ఇప్పటికే సర్కారు బడుల్లోని ప దో తరగతి ఉత్తీర్ణతా శాతంను పరిశీలిస్తే కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా వస్తున్నాయన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాజేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ముషీరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంపై కుటుంబ సభ్యులు నలుగురు కలసి వెళ్తూ ఉండగా ప్రమాదానికి గురై వాహనం నడుపుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. దోమలగూడ ఎస్ఐ కే.శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బి.అశోక్(38) అనే వ్యక్తి రాంనగర్‌లో నివసిస్తూ, నెక్లెస్ రోడ్డులో క్యాంటిన్ నడుపుతూ ఉండేవాడు. సోమవారం సాయంత్రం రాంనగర్ నుండి నెక్లెస్ రోడ్డులోని క్యాంటిన్‌కు భార్య లావణ్య(30), చెల్లెలు కవిత (31), కూతురు (6) తో కలసి ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. స్టీల్ బ్రిడ్జ్ నుండి దిగుతున్న క్రమంలో బండి అదుపుతప్పి డివైడర్‌ను గుద్దుకుని క్రింద పడిపోవటంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా కుటుంబ సభ్యులు గాయాలతో బయట పడ్డారు. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని, అశోక్ మృతదేహాన్ని గాంధీ హాస్పటల్‌కు తరలించి, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం శ్రీకర హాస్పటల్‌కు తరలించారు. అశోక్ కుమార్తెకు కూడా తలకు బలమైన గాయాలయ్యాయని, ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎక్కువ మందితో పరిమితికి మించి ద్విచక్రవాహనంపై ప్రయాణమే ప్రమాదానికి కారణం కావచ్చని, అశోక్ హెల్మెట్ పెట్టుకున్నప్పటికీ, దాని క్లిప్ పెట్టుకోకపోవటం వల్ల హెల్మెట్ క్రింద పడి తలకు బలమైన గాయాలు అయినట్లు భావిస్తున్నారు.

## భవనంపై నుంచి జారి పడి ప్లంబర్ మృతి

**చార్మినార్, జూలై 28 ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు భవనంపై నుంచి జారి పడి ఓ ప్లంబర్ మృతి చెందిన సంఘటన బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.ప్రవీణ్ కుమార్ కథనం ప్రకారం..పాతబస్తీ జహానుమా ప్రాంతానికి చెందిన మహ్మద్ చాంద్ (34) వృత్తి రీత్యా ప్లంబర్. ప్లంబర్ పని చేస్తూ భార్య, పిల్లలను పోషిస్తున్నాడు. కాగా సోమవారం ఉదయం కిషన్‌బాగ్‌లోని చిరాగ్‌అలీనగర్‌లో ప్లంబర్ పని కోసం మహ్మద్ చాంద్ వెళ్లాడు. భవనం మొదటి అంతస్థు మీదకు ఎక్కి మహ్మద్ చాంద్ పైపు పనులు చేస్తున్నాడు. తుప్పు పట్టి ఉన్న పైపు లైన్ విరిగి పోవటంతో అదుపు తప్పి మహ్మద్ చాంద్ భవనం మీద నుంచి కిందకు జారి పడి పోయాడు. ఈ సంఘనటలో మహ్మద్ చాంద్ తలకు తీవ్ర గాయల అయ్యాయి. బహదూర్‌పుర లో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా అప్పటికే ప్లంబర్ మహ్మద్ చాంద్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం చాంద్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. చని పోయిన మహ్మద్ చాంద్‌కు భార్య, పిల్లలు కలరు. ఈ కేసు ను బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ఆగస్టు 23,24 తేదీల్లో 'ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్'

**హైదరాబాద్, జూలై 28,ప్రభాతవార్త:**
ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ 2025ను ఆగస్టు 23,23 తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు సోమవారం బంజారాహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో బాక్సర్ నికత్‌జరీన్ చేతుల మీదుగా టీషర్ట్, మెడల్స్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు 23న శనివారం ఉదయం 7గంటలకు హైటెక్స్‌లో 5కెరన్, ఆగస్టు 24ఆదివారం ఫుల్ మారథాన్‌ను ఉదయం 4.30కి పీపుల్స్‌ప్లాజాలో ప్రారంభమై గచ్చిబౌలి స్టేడియం వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈసారి దాదాపు 28వేలమంది ఈరేస్‌లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎండిసి ఈడీ సంజీవ్ సహి, ఫస్ట్‌బ్యాంక్ తెలంగాణ రీజనల్ హెడ్ శ్రీనివాస్‌గుట్టి, రైస్ డైరెక్టర్ రాజేశ్ వెచ్చా పాల్గొన్నారు.

### పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీ మహేష్ బాబు సంస్మరణ సభ

**చిక్కడపల్లి, జూలై 28 ప్రభాతవార్త:** ఇటీవల మృతి చెందిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి భర్త, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీ మహేష్ బాబు సంస్మరణ సభలో సోమవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పాల్గొన్నారు. మహేష్‌బాబు మంచి అధికారిగా పేరును సంపాదించారని ముఠాగోపాల్ అన్నారు. ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించాల్సిన ఆయన అనతికాలంలోనే మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సభలో బిఆర్ఎస్ సీనియర్ నేత ముఠానరేశ్, గడ్డమీది శ్రీనివాస్, బంగారి ఉమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట జూలై 28 ప్రభాతవార్త**
ఒకే పాఠశాలలో ఒకే గదిలో కూర్చొని విద్యను అభ్యసించి ఆడుతూ పాడుతూ ఆనందంగా పదవ తరగతి చదివిన తోటి సహచర మిత్రుడు మృతిచెందాడన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని, మృతి చెందిన చిన్నయ్య కుటుంబానికి మనకు ఉన్నంతలో కొత్తవరకైనా అబ్బి చిన్నయ్య కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి, అతని కుటుంబానికి అండగా నిలుద్దామన్న గొప్ప మనసుతో సోమవారం పాపిరెడ్డి గూడ గ్రామంలో చిన్నయ్య భార్య సరిత, కూతురు అక్షయ లకు 35 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించి తోటి సహచర మిత్రుడి కుటుంబాన్ని ఆదుకొని వారి గొప్ప మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య మిత్రులు మధునాల శివానంద్, ఎండి జహంగీర్, కిరణ్ కుమార్ గౌడ్, ఎం ఆంజనేయులు, పి రాఘవేందర్, కే ఆంజనేయులు, జి మహేందర్ రెడ్డి, దావీద్ లు పాల్గొన్నారు.



కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రతాప్‌రెడ్డి

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**చేర్యాల, జూలై 28, ప్రభాతవార్త :** బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో 30 మంది యువకులకు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మంజ మల్లేశం, ఆడెపు చంద్రయ్య, పాల లక్ష్మినారాయణ, ఆడెపు నరేందర్, చింతల మల్లేశం, బందిగా రాకేష్ కృష్ణన్, అందె నానిబాబు, నీలం సన్నీ, తాటికొండ సదానందం, ఖలీం పాష, బత్తెపు అరవింద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయానికి బిటి రోడ్డు మంజూరు చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న సిపిఐ నాయకులు

**చేర్యాల, జూలై 28, ప్రభాతవార్త :** మండలంలోని ముస్త్యాల గ్రామంలో ఉన్న వేముల పోచమ్మ దేవాలయానికి వెళ్లేందుకు బీటి రోడ్డును మంజూరు చేయాలని సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. సోమవారం తహసీల్దార్ దిలీప్‌నాయక్‌ను కలిసి మాట్లాడారు. భక్తులు, ప్రజలు ఈదారిపై దేవాలయానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షం పడితే ఈ దారంతా బురదమయమై నడవలేకపోతున్నారని చెప్పారు. అనంతరం తహసీల్దారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని తెలిపినట్లు వారు తెలిపారు. నాయకులు అందె అశోక్, ఈరి భూమయ్య, సిద్దిరాం భద్రయ్య, పొన్నబోయిన ప్రభాకర్, బింగి రాజు, పుల్ల కుమార్, నర్సి రెడ్డి, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## 108, 102 వాహనాల తనిఖీలు

**హుస్నాబాద్ రూరల్, జూలై 27, ప్రభాతవార్త :** పట్టణంలో అత్యవసర విభాగంలో పనిచేసే అంబులెన్స్ (108), అమ్మఒడి (102) వాహనాలను సోమవారం ఈఎంఆర్ఐ, గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ సంస్థ, రాష్ట్ర నాణ్యత విభాగ అధికారి కిషోర్ సంస్థ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజరు షేక్ జాన్ షాహిద్, జిల్లా మేనేజరు హరిరామ కృష్ణ అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలలోని పరికరాలు, వాటి పని తీరు, అంబులెన్స్‌ల రికార్డులు పరిశీలించారు. అనంతరం ఈఎంటి, పైలెట్‌లకు పలు సూచనలు చేసి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర విభాగంలో నడిచే అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఈఎంఆర్ఐ, గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలోనే సేవలందిస్తున్నాయన్నారు.

## రామాయంపేటను అభివృద్ధి చేస్తా

### టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చౌదరి సుప్రభాతరావు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 28, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు, రెడ్డి కాలనీలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కాగా సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గతంలో శంకుస్థాపన చేసిన పనులను త్వరలోనే ప్రారంభించి, పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్నివార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలు చేపడతామన్నారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి వెడల్పు చేయడమే కాకుండా సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. రామయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సరాఫ్ యాదగిరి, మాజీ కౌన్సిలర్‌లు దేమె యాదగిరి, చిలుక గంగాధర్, అల్లాడి వెంకటేశ్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, రేవెల్లి వినయ్‌సాగర్, పిట్ల ప్రకాశ్, ఎనిశెట్టి అశోక్, కాలనీవాసులు ఫ్లోవెల్ కిష్టారెడ్డి, కావేటి ఎల్లం యాదవ్, మెట్టు యాదగిరి, తొనిగండ్ల శంకరయ్య, మెట్టు రాజు, అబ్రమైన గంగారాం పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 8వ ఎడిషన్ ప్రారంభం

**గజ్వేల్, జూలై 28 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా హరిసేత ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఎనిమిదవ ఎడిషన్ లోగోను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సోమవారం లాంచ్ చేసి మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ ఏడు వసంతాలుగా విజయవంతంగా ముందుకు వెళ్తున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఎనిమిదవ ఎడిషన్ కీసర గుట్టలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ చేతులమీదుగా ప్రారంభమైందని అన్నారు. భారతదేశాన్ని పచ్చదనంతో నింపాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభమైందని, ఒకరు మూడు మొక్కలు నాటి మరో ముగ్గురికి చాలెంజ్ విసిరి మూడు మొక్కలు నాటాల్సిందిగా చాలెంజ్ విసరగా అది నేడు 20 కోట్లకుపైగా మొక్కలు నాటిన బృహత్తర కార్యక్రమం అయిందన్నారు. సామాన్యుల నుండి సినీ ప్రముఖులు, రాజకీయాలకతీతంగా, కవులు, కళాకారులు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక యజ్ఞంలా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హరితసేన గజ్వేల్ మండల కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌గౌడ్, సురేష్‌గౌడ్, కార్తిక్, వెంకట్ పాల్గొన్నారు.



గ్రీన్ ఇండియా చాలెంజ్ 8వ ఎడిషన్ లోగోను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

# ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**బెజ్జంకి, జూలై 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతీ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని వీరాపూర్, దాచారం, రాంసాగర్, బెజ్జంకి గ్రామాలలో ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. వీరాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ నూతన భవనం, కిచెన్‌షెడ్‌తోపాటు సిసిరోడ్లను ప్రారంభించారు. అదే విధంగా మండలంలోని రాంసాగర్‌లో నూతన గ్రామ పంచాయతీకి భూమిపూజ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు రేషన్‌కార్డులు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులతో పాటు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుండి నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని, ప్రతీ కుటుంబానికి పథకాలు అందేవిధంగా చూస్తుందన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడివో ప్రవీణ్, ఎమ్మార్వో చంద్రశేఖర్, పార్టీ బ్లాక్ అధ్యక్షుడు దామోదర్, నాయకులు రత్నాకర్‌రెడ్డి, సంతోష్, పోచయ్య, రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రభాకర్ ఉన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## గిరిజన సంక్షేమ హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

**నర్సాపూర్ జూలై 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగులపల్లి బంజారా నగర్‌లో గిరిజన సంక్షేమ హాస్టల్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మూడు కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్‌లోని బస్టాండ్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రి ధర్మేందర్ ప్రధాన్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగులపల్లి బంజారా నగర్ లో నూతనంగా నిర్మించనున్న గిరిజన సంక్షేమ హాస్టల్ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ఈ హాస్టల్ భవన నిర్మాణానికి మెదక్ ఎంపి రఘునందన్‌కావు కృషి ఎంతగా ఉందన్నారు. ఈ కార్యక్రమంల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళియాదవ్, బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, మాజీ కౌన్సిలర్లు సంఘసాని సురేష్, లతా రమేష్ యాదవ్, ఎరుకలి యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు పాప గారి రమేష్ గౌడ్, అంజి గౌడ్, మండల అధ్యక్షులు నీలి నాగేష్, పట్టణ అధ్యక్షుడు నీరుడి చంద్రయ్య, సంజీవరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, బిజెపి నాయకులు నారాయణరెడ్డి, బోర్ వెల్ రాంరెడ్డి, బాదే బాలరాజ్, సంగసాని రాజు, నాగేష్ దాసు, హరీష్, నాగ ప్రభు, పెద్దపులి రవి, కృష్ణ విజయ్ అనిల్ వేణు గౌడ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**నర్సాపూర్ జూలై 28, ప్రభాతవార్త:** బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని నర్సాపూర్ చౌరస్తాలోని తిరిగి మళ్లీ అదే స్థానంలో ఏర్పాటు చేయాలని హోలీయో దాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి అన్నారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు వెడల్పులో తీసివేశారు. ఈ మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి మళ్లీ అదేస్థానం చౌరస్తాలో ఏర్పాటు చేయాలని అన్నారు. అంతేగాక ఎస్సీ కులాల వారికున్న 15 రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలన్నారు. భారత రాజ్యాంగాన్ని కర్ణాటక తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రత్యేక సబ్జెక్టుగా సాంఘిక శాస్త్రం పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. అంతేగాక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, భారత రాజ్యాంగంలో విలువలు హక్కులు ప్రాథమిక సూత్రాలను ప్రాథమిక స్థాయి దశ నుంచి పాఠ్యాంశాల్లో చేర్చితే విద్యార్థులు నేర్చుకోవడానికి మంచి అవకాశం అని పేర్కొంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హోలియో దాసరి హక్కుల పోరాట సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ చేరికలు...

**కొమురవెల్లి, జూలై 28, ప్రభాతవార్త :** ప్రజాసంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు పాటుపడుతుందని...కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు అకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీలకు రాజీనామాలు చేసి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలుచేస్తూ ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. అంజయ్య, స్వామి, రవి, కిషన్, బాబు, అజయ్, అశోక్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, చేర్యాల పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, నాయకులు సుమలత, బాలయ్య, చెరుకు రమణారెడ్డి, ఎర్రుపల రాజు, చింతల రమేష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

## పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

### గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ, ప్రభుత్వ వైద్యాధికారి మధుకర్

**గుమ్మడిదల, జూలై 28 ప్రభాతవార్త :** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని మున్సిపల్ కమిషనర్ దశరథ కోరారు. సోమవారం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి, దోమడుగు, వార్డులలో పలు కాలనీలను సందర్శించి పరిశుభ్రతపై మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు సూచించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని కోరునట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్య అధికారి మధుకర్ మాట్లాడుతూ కాలానుగుణంగా వ్యాధుల నియంత్రపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అలాగే సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్య స్థితిగతులను ఆరా తీయాలని సూచించారు. డెంగ్యూ దోమ మానవునికి కుడితే చాలా ప్రమాదకరమని ఎవరైనా జ్వరం తలనొప్పి ఒళ్ళునొప్పులతో బాధపడితే తక్షణమే ప్రభుత్వ వైద్య కేంద్రమును సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, ఈవో ప్రభాకర్, సంగీత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి



కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

**సదాశివపేట, జూలై 28(ప్రభాతవార్త):** సిద్దాపూర్ కాలనీలో పూరి గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి పొజిషన్ చూపించాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు తాజొద్దీన్ అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ ముందు సదాశివపేటలోని సిద్దాపూర్ కాలనీలో ప్రజలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు తాజొద్దీన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పూరి గుడిసెలు వెస్సుకొని వేసుకొని జీవిస్తున్న పేద ప్రజలకు ఎన్నో పట్టాలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి పొజిషన్ చూపించాలన్నారు. అరులైన పేదలందరికీ ప్రభుత్వం వెంటనే ఇండ్ల పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కరులైన ప్రజలకు మంజూరు చేయాలని డబుల్ బెడ్ రూం లో జరిగిన అవకతవకల పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బుజ్జమ్మ, అనసూజ పాల్గొన్నారు.

## ఘనంగా గోదా అమ్మవారి జన్మదిన వేడుకలు



వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

**చేర్యాల, జూలై 28, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీగోదా అమ్మవారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 5 గంటల నుండి ప్రధాన అర్చకులు శేషాచార్యులు రాజుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి శ్రావణమాస వాయినం ఒడిబియ్యం, వస్త్రాలు, పుసుపు, కుంకుమ, గాజులు సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం.

**నర్సాపూర్ జూలై 28, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సుందరాకాండ, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి ఆలయంలో సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణం తో పాటు ఆధ్యాత్మిక ప్రవచనములు సుందరాకాండ శ్రీనివాస్ రావు ప్రభోదించారు. ఈ సందర్భంగా సుందరకాండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఆధ్యాత్మిక చింతనతో భగవంతుని ఎడల భక్తితో మెలగావాలన్నారు, ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్ గుప్తా, మల్లేశం గుప్తా, హరీష్ గుప్తా, మాచర్ల భూమేష్ గుప్తా, చేల్మెట్ సంజీవ్, నోముల పాండురంగం గుప్తా, సోలేటి హరి గుప్తా, సోలేటి రఘు గుప్తా, రేఖ వెంకన్న గుప్తా, నగేష్ గుప్త, నోముల శ్రీనివాస్ గుప్తా, ప్రభు శంకర్ గుప్తా, నవీన్ గుప్తా, మిరియాల చంద్రశేఖర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



గ్రామ దేవతల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు

## ఎల్కంటిలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

**గజ్వేల్ టౌన్, జూలై 28 (ప్రభాతవార్త):** రాయపోల్ మండలం ఎల్కంటి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా గ్రామ దేవతలు శ్రీ రేణుకా ఎల్లమ్మ, మహంకాళమ్మ, దుర్గమ్మ, నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎడ్ల బండ్లు, వాహనాల ఊరేగింపు నిర్వహించగా బైండ్ల పంబాల కళాకారుల నృత్యాలతో డప్పుచప్పుళ్ల మధ్య గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో ఆలయాలకు చేరుకొని అమ్మవార్లను దర్శించుకొని పూజించారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ తొర్రి శ్యామల కుమార్, తాజా మాజీ ఎంపిటిసి పిట్ల వెంకటయ్యలు మాట్లాడుతూ గ్రామ దేవతల కృపాకటాక్షాలతో పాడిపంటలు మంచిగా పండి గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ ప్రజలంతా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామ దేవతల ఉత్సవాల సందర్భంగా రాయపోల్ ఎస్ఐ మానస, బేగంపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది బందోబస్తు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జూలూరి కృష్ణగౌడ్, ప్రవీణ్‌గౌడ్, దాసమైన స్వామి, జాల రాజయ్య, పిట్ల స్వామి, తొర్రి మల్లేష్, మంగలి సురేష్, రాయపోల్ రజక సంఘం అధ్యక్షుడు సాకలి బిక్షపతి, బరకం జాంగిర్, నర్సింలు, శ్రీనివాస్, ఎల్కంటి గ్రామ సొసైటీ అధ్యక్షుడు బరకం కుమార్, గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

**బెజ్జంకి, జూలై 28, ప్రభాతవార్త :** యూరియా వాడకంతో పోలిస్తే నానో యూరియా వినియోగం ద్వారా రైతులకు ఖర్చు తగ్గడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడినట్లు ఉంటుందని మండల వ్యవసాయ అధికారి సంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని కల్లెపల్లి గ్రామంలో పర్యటించి పత్తి పంటలను సందర్శించారు. ఈసందర్భంగా నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియా పిచికారి వల్ల యూరియా నేరుగా ఆకులపై పడి మొక్కలో పోశకాలు పెరుగుతాయన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చేనులో మొక్కలు ఎండు ముకం పడితే కాపర్ ఆక్సి క్లోరైడ్, 3గ్రాములకు ఒక లీటర్ నీటి చొప్పున చెట్లకు మొదట్లో నాజిల్ వేసి పోయాలన్నారు. పచ్చదోమ, పేనుబంక ఆశిస్తే ఇమిడా క్లోప్రిడ్ ఎకరానికి 250 ఎంఎల్ పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం కల్లెపల్లిలో గల కెడిసిఎంఎస్ ఎరువులకు దుఖాణంలో ఎరువుల నిలువలను పరిశీలించారు.

## ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం

**గజ్వేల్ టౌన్, జూలై 28 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం స్వామివారికి విశేష పూజలతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ కలియుగ వైకుంఠ వాసుడు శ్రీవెంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో అందరూ బాగుండాలని శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కళ్యాణంలో కూర్చునే జంటలు ఆలయ కమిటీని సంప్రదించవచ్చని, శ్రావణమాసంలో స్వామివారిని పూజిస్తే పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. శ్రావణమాసం నెల రోజులు ప్రతిరోజు స్వామివారి కళ్యాణం ఉంటుందని అన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి

### పార్టీ మండల అధ్యక్షుడు పోగుల రాజు

**చిన్నశంకరంపేట, జూలై 28, ప్రభాతవార్త:** బిజెపితోనే అభివృద్ధి సాధ్యం అని బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. దశాబ్దాలుగా చేగుంట వద్ద ఉన్న రైల్వే గేటు వద్ద బ్రిడ్జి లేకపోవడంతో రైలు వచ్చిన ప్రతి సారి గేటు పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యనుతీర్చడానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎంతో కృషి చేశారని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను ఇవ్వకపోయిన, గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు కేంద్రంతో మాట్లాడి రైల్వే మంత్రి అశ్వినికుమార్‌తో ఆర్‌ఓబి మంజూరు చేయించారని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద పోగుల రాజు ఆధ్వర్యంలో ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, ఆకుల రాజు, మంజుల, శ్రీనివాస్, శివశంకర్‌లు ఉన్నారు.



రఘునందన్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి శ్రేణులు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి ఒకరోజు శిక్ష

**నర్సాపూర్ జూలై 28, ప్రభాతవార్త:** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒక వ్యక్తికి నర్సాపూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి ఎం.హేమలత ఒకరోజు శిక్ష విధిస్తు తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ బి లింగం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో డ్రంక్స్ అండ్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. ఈ మేరకు డ్రంక్స్ అండ్ డ్రైవ్ లో రహీం అనే వ్యక్తి డ్రంక్స్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డడని తెలిపారు. ఈ మేరకు రహీం అనే వ్యక్తికి సోమవారం నర్సాపూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి హేమలత ముందు హాజరు పరుచగా కోర్టులో మున్సిఫ్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి ఎం. హేమలత ఒకరోజు శిక్ష విధిస్తు తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ బి.లింగం తెలిపారు.

# ప్రాథమిక అంశాలపై పట్టు - విజయానికి తొలి మెట్టు

### సెయింట్ ఫౌండర్ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి

**పటాన్‌చెరు, జూలై 28, ప్రభాతవార్త:** ప్రాథమిక అంశాలపై మంచి అవగాహన ఏర్పరచుకుని, వాటిపై పట్టు సాధించడం విజయానికి తొలి మెట్టుగా సెయింట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ బి.వి. ఆర్.మోహన్‌రెడ్డి అభివర్ణించారు. ఇంజనీరింగ్ ఒక మెరుగైన భవిష్యత్తు: ఆవిష్కరణ, బాధ్యత, ఉద్దేశం అనే అంశంపై సోమవారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. విద్యార్థుల ప్రేరణ కార్యక్రమం 2025 లో డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ, విజయానికి ఆరు సూత్రాలు న్నాయని, అవి ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడం, ఆసక్తిగా ఉండడం, అర్థవంతమైన స్నేహాలను నిర్మించుకోవడం, నిర్భయంగా ప్రయోగాలు చేయడం, మెంటార్ల నుంచి మార్గదర్శనం పొందడం, ప్రపంచ పరిణామాల గురించి తెలుసుకోవడంగా ఆయన వివరించారు. రాబోయే 40 సంవత్సరాలలో భారతదేశం, లేదా ప్రపంచం ఎలాఉంటుందో ఊహించమని కోరుతూ, సాంకేతిక మార్పు అపూర్వమైన వేగాన్ని డాక్టర్ రెడ్డి ప్రముఖంగా ప్రస్తావించారు. సాంకేతికత వేగవంతం అవుతోందని, తనను తాను విస్తరించుకుంటూ సర్వవ్యాప్తి చెందుతోందని, ఇది భవిష్య త్తును రూపొందించుకోవడానికి విద్యార్థులకు అపారమైన అవకాశాలను సృష్టిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా నాలుగు కీలక సాంకేతిక స్తంభాలను నొక్కిచెప్పారు. కంప్యూటింగ్, నిల్వ-వేగంగా, చిన్నదిగా, చౌకగా మారడానికి అవి నిరంతరం వృద్ధి చెందుతున్నాయని అన్నారు. కమ్యూనికేషన్-5జీవంటి పురోగతులతో తక్షణ కనెక్టివిటీని అనుమతిస్తోందని చెప్పారు. ఇక అల్గోరిథంలు, కృత్రిమ మేధస్సు(ఏఐ) వాస్తవసమయ డేటా ను కార్యాచరణ మేధస్సుగా మారుస్తోందని డాక్టర్ రెడ్డి వివరించారు. విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ మోహన్ రెడ్డి బదులిస్తూ, తన వ్యవస్థాపక



మాట్లాడుతున్న డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి

ప్రయాణాన్ని ఆరంభించడానికి 1991లో వచ్చిన ప్రపంచీకరణ, సరళీకరణ వంటివి ఉపకరించాయన్నారు. విశ్వాసం ఉన్నచోటే విజయవంతమైన చర్చలకు వీలుంటుందని చెప్పారు. మన దేశం ఎప్పటికైనా అసలు పరికరాల తయారీదారు (ఓఈఎం)గా అవుతుందా అన్న ప్రశ్నకు, భారతదేశం దానిని సాధించి తీరుతుందని డాక్టర్ రెడ్డి ధీమాగా, ఆత్మవిశ్వాసంతో బదులిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ - కోర్ ఇంజనీరింగ్‌డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి డాక్టర్ మోహన్ రెడ్డిని సత్కరించగా, గీతం తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు ఆయనకు సహకరించారు.


**PUBLIC NOTICE**

The general public is here by informed that, **Narra Vamsi Krishna** purchased the below Mentioned shedule of the property from it's owners dated on 04/07/2025. Located at kollur village, Ramachandrapuram district, Sangareddy.
If anybody is having any objection claim intrest, dispute for the above sale transaction, he / she / they may contact the undersigned the documentary proof substantiating his/her/their objections/claims/details of the dispute /s within (7) days from the date of this publication
If there are no third party claims/ objections/disputes in respect of the schedule property, then I will proceed with my further plans in the site. Thereafter no claims/objections/ disputes will not be entertained.

**SCHEDULE OF THE PROPERTY:**
Survey No/subno - Extent - Purchased from
1) 318/ఆ3 /2. -0.0075 -Bilkis Begum
2) 318ఆ3/2/3-0.0440-Anees Sultana
3) 318/ఆ3/2 -0.0200-Bilkis Begum
4) 318/ఆ3/2/3-0.0440-Fareesa Sulthana
5) 317/ఆ3/1 -0.0200-Nayma Sulthana
6) 324/ఆ3/1/3 -0.0200-Nafees Sulthana

**CONTACT DETAILS:**
**Narra Vamsi Krishna**
Plot No-193, Tulasivanam Colony, Beeramguda Ameenpur-502032.
**PH NO: 9700717762/7989925397**



**IN THE COURT OF THE PRL. DIST. JUDGE AT SANGAREDDY**
**I.A.No. 2863 of 2024**
**in**
**ASSP. No. 5967 of 2024**

Between
**Smt. L Eeramma and another**
**...Petitioner/Appellant**
AND
**Smt. Rukkamma and others**
**...Respondents/Respondents**
**NOTICE**

To,
**Sri. Biridar Mohan Reddy** S/o Manik Reddy age 55 years, Occ: Agrl R/o Burdipad (V), Mandal Zahirabad, Dist. Sangareddy. **...Respondent No.3**
Sir
Please take notice that the above named appellants has filed a appeal against the judgment and decree in O.S.No.11/18 passed by the Hon'ble senior civil judge at Sangareddy, along with limitation petition. the said case is posted for your appearance on **13-8-2025**.
Therefore I hereby call upon you to be appear before the Hon'ble court either in person or through advocate on the said date on **13-8-2025 at 10-30 A.M.** duly instructed by you, failing which the matter will be heard and determined set exparte in your absence.
//By order of the Court//
**Sd/- C. VITTAL REDDY**
**Advocate**
Sangareddy, **Cell.No. 6303858256**



కలెక్టరేట్లో వినతి పత్రం అందజేస్తున్న నాయి బ్రాహ్మణులు

## నాయిబ్రాహ్మణులకు అన్యాయం చేయకండి

**నందిగామ, జూలై 28 ప్రభాతవార్త :** మా పూర్వీకుల నుండి తరతరాలుగా నాయి బ్రాహ్మణ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నామని, మా జీవనోపాధిని దెబ్బతీసే ఆర్టికల్ 19/1 జీవోను పున పరిశీలించాలని నందిగామ మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జర్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ పేషీలో వినతి పత్రం అందజేశారు. అనాదిగా వస్తున్న ఆచారాన్ని తుంగలో తొక్కినాయి బ్రాహ్మణుల కుల వృత్తిని దెబ్బతీసే కుట్రలో భాగంగా ఇతర కులస్తులు సెలూన్ షాపులు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం నాయి బ్రాహ్మణుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటమే అని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణేతరులకు సెలూన్ షాపు లైసెన్సులు ఇవ్వకూడదని వారు కలెక్టర్ పేస్కు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ వెంకటేష్, ప్రవీణ్, లక్ష్మణ్, బాల్ రాజ్, అశోక్, రాజు, శ్రీకాంత్, రామచంద్రయ్య, రమేష్, రాజ్ కుమార్, మల్లేష్ , మిట్టు తదితరులున్నారు.

## దారితప్పిన బాలుడు

**పరిగి/పూడూరు జూలై 28 ప్రభాతవార్త :** సోమవారం, చేవెళ్ల బస్టాండ్లో తాండూర్ డిపో బస్సు ఎక్కి దారితప్పిన బాలుని పేరు ప్రవీణ్ అని, తండ్రి ఎల్లప్ప, వయస్సు 7 సంవత్సరాలని , తల్లి దండ్రులు బాలుని వెంబడి లేక పోవటంతో ఆర్టీసీ సిబ్బంది బాలున్ని చెంగోముల్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఈ బాలుని ఆచూకీ తెలిసిన వారు చెంగోముల్ పోలీస్ స్టేషన్కు తగిన, ఆధారాలతో వచ్చి తీసుకొని వెళ్లాలని ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి తెలిపారు.



## ఫించన్లు చెల్లించాలి

**జిల్లేడు చౌదరిగూడెం, జూలై, 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం వృద్దులకు, వికలాంగులు, వితంతు తదితర ఫించన్లను వెంటనే చెల్లించాలని బీజెపి మండల అధ్యక్షుడు ఎదిర రాజు సోమవారం డిమాండ్ చేశారు. గత మూడు నెలల నుంచి ప్రభుత్వం ఫించన్ చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. ప్రతి నెల ఒకటవ తేదిన అందిచాల్సిన ఫించన్ నెలల గడుస్తున్న అందిచడం లేదని ఆయన పెర్కోన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఫించన్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**తలకొండపల్లి జూలై 28, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ రఘుమా రెడ్డి అనే వ్యక్తి సోమవారం నాడు మృతి చెందాడు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విషయం తెలుసుకొని హైదరాబాదులోని మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘు మా రెడ్డి మృతి చెందడం బాధాకరమని కుటుంబ సభ్యులకు ఆయన వెంట తీరని లోటని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఆయన వెంట ఎమ్మెల్యే సోదరులు వెంకటరెడ్డి ,దశరథ రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు



ధూమపానానికి వ్యతిరేకంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

## విద్యార్థుల ర్యాలీ

**శామీర్పేట, జూలై 28, ప్రభాతవార్త :** పొగతాగటం మానండి..జీవితాన్ని కాపాడుకోండి అంటూ జగ్గంగూడ, సంపన్‌బోల్ గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నినాదాలతో ప్రజలను చైతన్యం చేశారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ, సంపన్‌బోల్ గ్రామాల్లో జీనియస్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు దూమపానం చేయటం (పొగాకు వాడటం) ఆరోగ్యానికి హానికరమని, పొగ తాగటం ఒక వ్యసనం అని దాన్ని తాగటం మాని జీవితాన్ని కాపాడుకోవాలని విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జీనియర్ హైస్కూల్ కరస్పాండెంట్ జె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ కల్పానారెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ ఆంటోని ఎడ్విన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో వారితో పాటు గ్రామస్థులు, పాల్గొన్నారు. పొగతాగటం వల్ల క్యాన్సర్, ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్, మూత్రపిండాల క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఉంటాయని ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. దూమపానం మానండి అనే నినాదం మంచి ఉద్దేశం అని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడినవారు అవుతారని పలువురు అభినందించారు. జీనియస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి పొగతాగటం వల్ల కల్గే నష్టాలను వివరంగా తెలియజేయటం ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు.

# సమయపాలన పాటించాల్సిందే

### నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
### ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఎమ్మెల్యే యాదయ్య హెచ్చరిక

**షాబాద్, జులై 28, ప్రభాతవార్త :** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. షాబాద్‌లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో రూ. 3కోట్ల 50 లక్షలతో నూతనంగా అదనపు తరగతి గదులు, ల్యాట్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఎంపిడివో కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఇవ్వని రేషన్ కార్డులను తామ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. సమిష్టి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సమయపాలన పాటించాలని, లేని ఎడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ప్రత్యేక అధికారిని కృష్ణకుమారి, ఈఈ రామ్ కుమార్, డిప్యూటీ ఈఈ కలిముద్దిన్, ఏఈ రక్షిత్, ఎంపిడివో అపర్ణ, ఎంఈవో లక్ష్మణానాయక్, డిటి మధు. సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచులు జనార్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జంగయ్య, నర్సింహులు, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, లింగం, రవీందర్నాయక్, యాదగిరి, నాయకులు ఖాజామియా, రాహుల్ గుప్తా, సుభాన్ రెడ్డి, గౌరీశ్వర్, సూర్యగౌడ్, మహేష్, ప్రభాకర్ రెడ్డి, మాణిక్యం కిషోర్ నాయక్, శ్రీరామ్ రెడ్డి, నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



కస్తూర్భాగాంధీ పాఠశాలలో అదనపు గదులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, మధుసూదనరెడ్డి తదితరులు

## మూడు నెలల్లో లెక్క తేలుస్తాం

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్యే శంకర్ అల్టిమేటం**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 28 :** 'బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ వీధి రౌడీలా ప్రవర్తిస్తున్నాడు.. పార్టీ మెప్పుకోసం నీచమైన భాషను వాడుతూ పూర్తిగా దిగజారిపోయాడు.. నీవు మాట్లాడినట్లుగా నీకన్నా ఎక్కువగా మా కార్యకర్తలు మాట్లాడగలరు.. కానీ మాకు సంస్కారం అడ్డు వస్తుంది.. శిశుపాలుడి తప్పుల్లా నీ తప్పులు కూడా 100 పూర్తయ్యాయి.. మూడు నెలలు ఆగు నీ సంతగతి ఎంటో చూస్తాం' అంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి అల్టిమేటం జారీ చేశారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడతూ తెలంగాణలో రాజకీయ విలువలను పూర్తిగా దిగజార్చుతూ దురహంకారాన్ని ప్రదర్శిస్తూ సీఎం రేవంత్ రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్న కౌశికర్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. లేనిది ఉన్నట్టుగా దుష్ప్రచారానికి పాల్పడుతూ వికృత చేష్టలు చేస్తున్న ఆయన రాజకీయ విధానాలు రాజ్యాంగానికే విరుద్దంగా ఉన్నాయన్నారు. రోజురోజుకు బీఆర్ఎస్ నాయకులు విలువలు దిగజార్చుతున్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న కౌశిక్ రెడ్డిపై చట్ట ప్రకారమే చర్యలకు ఉపక్రమిస్తామని, తమ కార్యకర్తలు తలుచుకుంటే ఏమవుతుందో ప్రజలకు తెలుసని, కానీ తాము సంయమనం పాటిస్తున్నామని అన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## మానసిక ధైర్యమే కాపాడుతుంది

### పాత్రికేయుడు పాషాకు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ఓదార్పు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 28 :** మనిషి మానసికంగా ధైర్యంతో ఉండాలని కొన్ని సందర్భాల్లో ధైర్యమే మనల్ని కాపాడుతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన షాద్‌నగర్ జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ ఖాజాపాషా (లడ్డు)ను ఆయన పరామర్శించారు. సోమవారం శ్రీనగర్ కాలనీలోని ఖాజాపాష ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ప్రమాద సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వాహనాలు నడిపే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యుగంధర్, మహదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి, మీడియా మిత్రులు సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, వి6 రాజేష్, ప్రైమ్ 9 ఆంజనేయులు గౌడ్, నరసింహ్మారెడ్డి, దిశ రమేష్, బీఆర్ఎస్ నాయకుడు దినేష్ సాగర్, శివచారి, కాట సుధీర్, గుట్ట రాజు, బాదేపల్లి గోపాల్ గౌడ్, రవీందర్ రెడ్డి, తుప్పర రవీందర్, లింగారెడ్డిగూడ వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నిందుడిని గుర్తించటంలో ఎందుకీ జాప్యం?**

జర్నలిస్టు ఖాజాపాష కారు అద్దాలను పగలగొట్టిన దుండగులను గుర్తించడంలో పోలీసులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో చెప్పాలని లింగారెడ్డిగూడ మాజీ ఎంపీటీసీ బీశ్వ రామకృష్ణ కోరారు. దాడి జరిగి 15 రోజులు గడుస్తున్నా విచారణ పేరుతో పోలీసులు ఎందుకు కాలయాపన చేస్తున్నారన్నారు.

అలసత్వం వెనకాల ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టు ఆస్తులపై దాడులు జరిగితే కూడా ప్రజా పాలనలో చర్యలు ఉండవా? అని పేర్కొన్నారు.

# గురుకులం చుట్టూ సమస్యలే

### పట్టణ బిజెపి అధ్యక్షులు గుండేపల్లి ఆందోళన

**పరిగి, జూలై 28 ప్రభాతవార్త :** పరిగి పట్టణంలోని తుంకుల్ గడ్డ ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలను భారతీయ జనతా పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు గుండేపల్లి బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సందర్శించారు. గురుకులాలో దాదాపు 400 మంది ఉన్న విద్యార్థులకు సరైన మౌలిక వసతులు లేవని, ప్రస్తుతం భవనం గత 48 సంవత్సరాల క్రితం నిర్మించారన్నారు. పూర్తిగా శిథిలా వస్థకు చేరుకోవడంతో గదులు పైపెచ్చులు పూర్తిగా ఊడిపోయాయని, కిటికీలకు రెక్కలు పూర్తిగా ఊడిపోయి ఉండటం, హాస్టల్ బిల్డింగ్ చుట్టూ సరియైన డ్రైనేజ్ వ్యవస్థ, ఓపెన్ డ్రైనేజీ , చెత్తాచెదారంతో నిండుకున్నాయని చెప్పారు. విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతున్నారని, సరైన వసతులు కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. మౌలిక వసతుల కోసం నిధులు విడుదల చేయాలన్నారు. జూనియర్ కళాశాలలోని తరగతి గదుల్లోనే, డిగ్రీ విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని, డిగ్రీ కళాశాల కు శాశ్వత భవనాన్ని నిర్మించాలని, విద్యావ్యవస్థలో మౌలిక వసతులు కల్పించటంలో ప్రభుత్వం విఫలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు కాసుల శ్రీనివాస్, టీవీ నర్సింలు, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాల,కళాశాలలో పరిశీలిస్తున్న బిజెపి నేతలు

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి

**కడ్తాల్, జూలై 28, ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారని ప్రజా ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబీఏ గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను తహసిల్దార్, ముంతాజ్ బేగం, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేషన్ వినియోగదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయకపోవడం వల్ల ఎంతో మంది ఇబ్బందులకు గురయ్యారన్నారు. వారికి ప్రభుత్వ పథకాలు అందకుండా పోయాయన్నారు. ఈ రేషన్ కార్డు పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన వారందరికీ వస్తాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి లాంటి అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేసి సిసి రోడ్లు, బిటి రోడ్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించేందు కోసం యంగ్ ఇండియన్ పాఠశాలను మంజూరు చేయించి తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ సమీపంలో 25 ఎకరాలలో రూ. రెండు వందల కోట్లతో నిర్మించడం కోసం ప్రభుత్వం టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ ప్రజా పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, టి పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సక్రమమైన భోదన అందించాలి

**మేడ్చల్, జూలై 28. ప్రభాతవార్త :** విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, వారికి సక్రమంగా భోదన అందించే విదంగా ప్రధానోపాధ్యాయులు చూడాలని ఎంఈఓ శంకరయ్య అన్నారు. మేడ్చల్ మండలంలోని ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశాన్ని సోమవారం ఎంఈఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎలాంటు లోటు పాట్లు లేకుండా శుచి శుభ్రంగా మెను నిర్వహించాలని తెలిపారు. ఇంకా అవసరమగు పాఠ్యపుస్తకాల వివరాలు తెలియజేస్తే వాటి సర్దుబాటు చేస్తామన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సక్రమంగా సమయానుకూలంగా నడుపాలని, విద్యార్థులకు అర్థమయ్యే విదంగా భోదించాలని సూచించారు. సమయానుకూలంగా పాఠ్యాంశాలు భోదించి విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ శంకరయ్య

## సిఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

**చేవెళ్ల, జులై 28, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న వారు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రజాపాలనలో భాగంగా శంకర్ పల్లి పట్టణంలోని మణి గార్డెన్స్‌లో సీఎం సహాయనిధి చెక్కులతోపాటు నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తామన్నారు. అనంతరం శంకర్ పల్లి పట్టణం మరియు మండలానికి చెందిన లబ్ధిదారులకు మజూరైన రూ.10 లక్షల 71 వేల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మాజీప్ర జాప్రతి నిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న చీఫ్ విప్ యాదయ్య

## సకాలంలో ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోండి

**ఘట్‌కేసర్, జూలై 28, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌లు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్, చందుపట్లగూడలో సోమవారం వారు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. లబ్దిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలని సూచించారు. ప్రభుత్వం రూ. 5లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మాజీ కౌన్సిలర్లు బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి, కడుపొల్ల మల్లేశ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజలో పాల్గొన్న పావని, మహేశ్

## నేటి నుంచి నీలి నాలుక వ్యాధి నిరోధక టీకాలు

**షాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** జీవాలకు నేటి నుండి నీలి నాలుక వ్యాధి నిరోధక టీకాలను మండలంలోని అన్ని గ్రామాల్లో ఇవ్వనున్నట్లు షాబాద్, రేగడి దోస్వాడ పశువైద్యాధికారులు స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డిలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నీలిరంగు నాలుక వ్యాధి నిరోధక టీకాలు వేసేందుకు ఆరు బృందాలు ఈనెల 29 నుండి వచ్చేనెల ఆగస్టు 8వ తేదీ వరకు పనిచేస్తాయని తెలిపారు. ఈనెల 29న మక్తగూడ, హైతాబాద్, కుమ్మరిగూడ, కక్కులూరు, మాచనపల్లి, 30న నరెడ్లగూడా, కేసారం, దామర్లపల్లి, తిమ్మారెడ్డిగూడ, రుద్రారం, 31న ఏట్ల ఎర్రవల్లి, మద్దూర్, షాబాద్, అంతారం, నాన్ ధార్థాన్పేట్, వచ్చేనెల ఆగస్ట్ 1న రేగడి దోస్వాడ, మద్దూర్, కేశవ గూడ, లింగారెడ్డిగూడా, సాయిరెడ్డిగూడ, 2న ముద్దుముగూడ, అప్పారెడ్డిగూడ, లింగారెడ్డిగూడ, పోతుగల్, సోలిపేట, 4న లక్ష్మారావుగూడ, తాళ్లపల్లి, బోనగిరి పల్లి, చర్లగూడ, నాగర్కుంట, 5న మల్లారెడ్డి గూడ, కురువగూడ, పెద్దవేడు, బొబ్బిలిగామ, కొమరబండ, 6న గోల్లూరుగూడ, వెంకమ్మగూడ, ఎలుగొండగూడ, ఆస్పల్లి గూడ, పోలారం, 7,8 తేదీల్లో మండలంలో మిగిలిపోయిన జీవాలకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గొర్రెలు, మేకలు పెంపకం చేస్తున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం

**షాబాద్, జూలై 28, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు ముందుండి పోరాటం చేస్తుందని సంఘం మండల అధ్యక్షుడు దేవిడ్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని ఎలుగొండగూడ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు మల్లేష్ గౌడ్, జమ్లారాథోడ్‌లతో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలను ఎన్నిటినో పరిష్కరించామన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే అతిపెద్ద సంఘంగా పిఆర్‌టియుకు పేరు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఖాజాపాషా, రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిపల్లి బిసి సేన గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**జిల్లేడు చౌదరిగూడెం, జులై, 28, (ప్రభాతవార్త):** కులానికి చెందిన వారు అన్ని రంగాలతో పాటు రాజకీయ రంగంలో ఎదగాలని బీసీసేన మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ముష్టపల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నయ్య మాట్లాడుతూ బీసీలందరినీ ఐక్యంగ చేసేందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆయన ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో బీసీసేన గ్రామ కమిటీలను ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. బిసిలు వచ్చే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటీసి ఎన్నికల లో పోటి చేసేందుకు సిద్దమవుతున్నట్లు ఆయన పెర్కొన్నారు. రాజకీయంగ ఎదిగితేనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అనతరం ముష్టిపల్లి బిసి సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకు న్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మద్ది సత్యయ్య, ఉపాధ్యక్షుడిగా అన్నా శ్రీను, ప్రధాన కార్యదర్శిగా గోర్ల చెన్నయ్య, కార్యదర్శిగా చాకలఇ బాలయ్య, కోశాధికారిగి కాన్న సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, మల్లేష్, రాములు, మహెందర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



నూతన కమిటీ సభ్యులకు నియామకపు పత్రాలను అందజేస్తున్న మండల అధ్యక్షుడు చెన్నయ్య

## బోగస్ పేరుతో అర్హుల పెన్షన్లు తొలిగిస్తే సహించబోం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 28 :** బోగస్ పెన్షన్ల తొలగింపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) స్వాగతిస్తుందని, అయితే అదే పేరుతో అర్హులైన లబ్దిదారుల పెన్షన్లు కూడా రద్దు చేస్తే తీవ్ర నిరసనలకు సిద్ధంగా ఉండాలని ఎన్‌పీఆర్‌డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు తెలిపారు.

సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ చేయూత పెన్షన్ పున:సమీక్షలో ఫేస్ రికగ్నైజేషన్‌ను తప్పనిసరి చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్రంగా బాధపడుతున్నారన్నారు. అర్హులు బాధితు లుగా మారే పరిస్థితి తలెత్తితే ఉవ్వెత్తున ఉద్యమ పోరాటం చేస్తామని జిల్లా కమిటీ స్పష్టం చేసింది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌పీఆర్‌డీ అధ్యక్ష, కార్యదర్శులు

## పాల నాణ్యతను తీసే మిషన్లను ఇవ్వాలి

**తలకొండపల్లి, జూలై 28, ప్రభాత వార్త :** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన విజయ డైరీ సొసైటీ చైర్మన్ హరి మోహన్ రెడ్డి సోమవారం తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ అనిరుధ్ రెడ్డిని కలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో ఉన్న విజయ పాల డైరీలకు పాల నాణ్యతను తీసే మిషన్లను ఇవ్వాలని కోరారు. గ్రామాలలో మిషన్లు, పాల క్యాన్లు సరిపడా అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాటు రైతులకు పాల బిల్లులు సకాలంలో ప్రభుత్వం ఇచ్చేలా చూడాలని కోరారు. అదేవిధంగా నాలుగు రూపాయల ఇన్సెంటివ్ ఎప్పటికప్పుడు వచ్చేలా చూడాలని కోరారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేలా తగిన కృషి చేసి తగినన్ని నిధులు కేటాయించాలని వారు కోరారు. హరి మోహన్ రెడ్డి యూత్ కి స్పందించిన రాష్ట్ర చైర్మన్ సకాలంలో బిల్లులు, మిషన్లలు, పాల క్యాన్ లు ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



విజయ డైరీ చైర్మన్ అనిరుద్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న సొసైటీ చైర్మన్ హరి మోహన్ రెడ్డి

## హుస్సేన్‌పూర్‌లో అభివృద్ధి పనుల తనిఖీ

**కొడంగల్, జూలై 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ గ్రామాన్ని నేషనల్ లేవల్ మానిటరింగ్ టీం సభ్యులు జోసెఫ్, వినోద్‌లు సోమవారం పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పనులను వారు తనిఖీ చేశారు. గ్రామంలో ఇప్పటికే చేపట్టిన పనులను తనిఖీ చేశారు.గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్లు, తెలంగాణా క్రీడా ప్రాంగణం, పశువుల షెడ్డు, ఉపాధిహామీ పథకంలో భూమిని చదును చేసే పనులను వారు పరిశీలించారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు.కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈజీఎస్ పథకంలో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈజీఎస్ దినసరి వేతనాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఏపీడి సరళ, ఎంపీడీఓ ఉషశ్రీ, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, ఏపీఓ రాములు, పీఆర్ ఏఈ రవికిరణ్,డీఆర్‌డీఏ వికారాబాద్ ఈసీ సైదులు,ఏపీఎం వెంకన్న,పంచాయతీ కార్యదర్శి కొండన్న తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులనుపరిశీలిస్తున్న మానిటరింగ్ టీం సభ్యులు

## తప్పిపోయిన బాలుడి ఆచూకీ లభ్యం

**శామీర్‌పేట, జూలై 28, ప్రభాతవార్త :** మూడు చింతలపల్లిలో సుమారు 10నుంచి 12ఏళ్ల మధ్య వయస్సు కల్గి ఉన్న తప్పిపోయిన ఓ బాలున్ని శామీర్‌పేట పోలీసులు గుర్తించి విచారణ జరిపి ఎట్టకేలకు తల్లికి అప్పగించారు. సోమవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ కథనం ప్రకారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లిలో పోలీస్ పెట్రోలింగ్ మొబైల్-1 వాహనం బృందం ఆదివారం సాయంత్రం తప్పిపోయిన ఓ బాలున్ని గుర్తించటం జరిగిందన్నారు. ఆ బాలున్ని విచారించగ తాను తప్పిపోయినట్లు చెపుతున్నా వివరాలు సరిగ్గా చెప్పలేక పోవటంతో ఆ బాలున్ని శామీర్‌పేట పిఎస్‌కు పోలీసులు తీసుకరావటం జరిగిందన్నారు. సిఐ శ్రీనాథ్ స్వయంగా బాలునితో మాట్లాడి ఆరా తీయగా తన పేరు బన్నీ అని, తల్లి పేరు రేణుక అని తెలుసుకున్నారు. ఆ వెంటనే అన్ని సమీప పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందించగ జవహర్‌నగర్‌లోని చెన్నాపూర్‌కు చెందినవాడిగ గుర్తించటం జరిగిందన్నారు. ఆ తరువాత బాలున్ని తల్లి రేణుక మొబైల్ ఫోన్‌నెంబరు సేకరించి ఆమెతో మాట్లాడగా ఆమె తన బాబు కనిపించకపోవటంతో ఏడుస్తూ ఉన్నట్లు తెలిపారు. తన దగ్గర ట్రావెలింగ్ ఖర్చులు కూడ లేవని చెప్పటంతో దీన్ని గమనించిన ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ స్పందించి కానిస్టేబుల్ నరేశ్‌ను వెంటనే చెన్నాపూర్‌కు పంపి బాలుడిని తల్లికి అప్పగించినట్లు, తన భాబును క్షేమంగా ఇంటికి తీసుకవచ్చిన శామీర్‌పేట పోలీసులకు ఆ తల్లి రేణుక దన్యవాదాలు తెలియజేశారు.



పోలీసులు బాలుడిని తల్లికి అప్పగించిన దృశ్యం